క్లుప్తంగా

గురుకుల పాఠశాలకు విద్యార్థుల ఎంపిక



మాగనూర్: మండలంలోని కొత్తపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన నాలుగురు విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షల్లో ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డి తెలిపారు. బుధవారం పాఠశాల ఆవరణంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రవేశ పరీక్షల్లో ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులను అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో సైతం బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థుల అభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

శివాలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం



ధన్వాడ: మండలంలోని గున్ముక్ల గ్రామంలోని కడుపరాయ స్వామి దేవాలయం దగ్గర నూతనంగా నిర్మిస్తున్న శివాలయ నిర్మాణానికి మాజీ ఎంపీటీసీ సుధీర్‌కుమార్‌రావు అత్త అనంత నిర్మలాదేవి రూ.లక్ష రూపాయల చెక్కును బుధవారం దేవాలయ నిర్మాణానికి కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్మలాదేవిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బాలయ్యగౌడ్, కృష్ణయ్య, నరసింహారెడ్డి, శాంతికుమార్, ఎండీ నాజర్, వెంకట్‌నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

శివాలయ నిర్మాణానికి..

మరికల్: మండలంలోని పస్పుల గ్రామంలో నిర్మిస్తున్న శివాలయానికి దాత కృష్ణయ్యగౌడ్ బుధవారం ఆర్థిక సాయం చేశారు. గత కొన్నాళ్ల నుంచి జరుగుతున్న శివాలయం పనులు త్వరగా జరిగేందుకు తనవంతు సాయంగా రూ.25వేల ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు. మరింత మంది దాతలు ముందుకొచ్చి సహకారం అందిస్తే ఆలయ పనులు త్వరగా పూర్తి చేసే అవకాశం ఉందన్ని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాజీ వైస్ ఎంపీపీకి అఖిలపక్ష నేతల నివాళి



కృష్ణా: మండల మొదటి తాజామాజీ వైస్ ఎంపీపీ తంగిడి ఈశ్వరప్పగౌడ అకాల మరణంతో మండల ప్రజలు, నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న మండల అఖిలపక్ష నాయకులు మండల కేంద్రంలోని మేన్‌రోడ్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు అమర్ కుమార్ దీక్షిత్ మాట్లాడారు. సంతాప సభలో నాయకులు చేగుంట శివప్ప, విజప్పగౌడ, శంకర్‌నాయక్, సర్ఫరాజ్‌ఖాన్, శంకరప్ప, జయప్రకాష్, మహాదేవ్, కిష్టప్ప, నాగేష్, శక్తిసింగ్, సంగప్పగౌడ, తదితరులు పాల్గొన్నారు.

పుర మేనేజర్‌పై చర్య తీసుకోవాలని నిరసన

నారాయణపేట టౌన్: పట్టణ పురపాలికలో విధులు నిర్వహిస్తున్న మేనేజర్ మల్లికార్జున్ కింది స్థాయి ఉద్యోగులను వేధింపులకు గురిచేస్తున్నాడని పలువురు ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులు వామపక్ష నాయకులతో కలిసి బుధవారం పురపాలక కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. మంగళవారం ఉదయం కంప్యూటర్ ఆపరేటర్ వనిత ఎల్ఆర్ఎస్ తీసుకుంటుండగా, మేనేజర్ మల్లికార్జున్ ఆమెను ఎల్ఆర్ఎస్ పనులు చేయొద్దని వాగ్వాదం చేశాడు. కమిషనర్ ఆదేశాల మేరకు తాను ఎల్ఆర్ఎస్ పని చేస్తున్నట్లు సమాధానం ఇవ్వగా, అసభ్య పదజాలంతో దూషించాడని ఆమె వాపోయింది. దీంతో విషయం తెలుసుకున్న సహ ఉద్యోగులు, కార్మికులు వామపక్ష నాయకులతో కలిసి పుర కార్యాలయం ఎదుట గంట పాటు మేనేజర్ మల్లికార్జున్‌పై చర్యలు తీసుకోవాలని నిరసన చేపట్టారు. కమిషనర్ భోగేశ్వర్లు జోక్యం చేసుకొని ఇరువురికి సర్దిచెప్పి ఇలాంటి వ్యవహారం పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటానని కార్యాలయ సిబ్బందికి హామీ ఇవ్వడంతో వ్యవహారం సద్దుమణిగింది. పుర మేనేజర్ మల్లికార్జున్ తీరుపై ఇదివరకే పలువురు మాజీ కౌన్సిలర్లు పైఅధికారులకు ఫిర్యాదు చేశారు. మేనేజర్ తీరుపై చర్యలు తీసుకోకపోవడంతో విమర్శలు వస్తున్నాయి.

ప్రతిగింజనూ కొనుగోలు చేస్తాం

- యాసంగిలో వరి ధాన్యం విక్రయ కేంద్రాలు ప్రారంభం
- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం అమ్ముకోవాలి
- పీఏసీఎస్ అధ్యక్షుడు ఈదప్ప



దామరగిద్ద కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ ఈదప్ప

దామరగిద్ద/మక్తల్: యాసంగిలో వరిధాన్యం పండించిన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ఈదప్ప అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం అందించే మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు కల్పించేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మండలంలోని కందెన్‌పల్లి, అన్నసాగర్, విఠలాపూర్ గ్రామాల్లో సెర్ఫ్, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మహిళా సంఘాల వారు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఓంప్రకాష్, అశోక్, శ్రీనివాస్, కన్కిరెడ్డి, శరణప్ప, అంజప్ప, ప్రహ్లాద్‌గౌడ్, బాబు, రఘు, లక్ష్మణ్, ఖాజా, ఏఎంసీ నర్సింహులు నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



సంగంబండలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న చైర్ పర్సన్ గవినోళ్ల రాధమ్మ

సంగంబండలో..

- మక్తల్ మండలంలోని సంగంబండ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని మక్తల్ మార్కెట్ చైర్‌పర్సన్ గవినోళ్ల రాధమ్మ ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని కోరారు. వరికి ప్రభుత్వం ధర రూ.2320 ఉంటుందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ మహదేవప్ప, మాజీ ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి, మాజీ సర్పంచు బాల్‌రెడ్డి, కార్యదర్శి రాములు, సుదర్శన్‌రెడ్డి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య



ముశ్రీఫాలో ఇంటింటా బడిబాట కార్యక్రమం చేపడుతున్న ఉపాధ్యాయులు

కోస్గి రూరల్: ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో మెరుగైన విద్యను అందిస్తున్నామని ప్రధానోపాధ్యాయులు శేఖరయ్య అన్నారు. బుధవారం మండలంలోని ముశ్రీఫా ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం చేపట్టారు. గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం, అల్పాహారం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఉచిత దుస్తులతో పాటు పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ మెరుగైన ఫలితాలు సాధిస్తున్నామని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలకృష్ణ, తదితరులు ఉన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటాం



ధన్వాడ: మండలంలో పోలీస్‌శాఖ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చెప్పట్టిన ఎస్ఐకి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని అఖిల పక్ష నాయకులు సహకారం అందించాలని కోరారు. ఇందులో మాజీ ఎంపీటీసీ సుదీర్‌కుమార్‌రావు, శివారెడ్డి, మల్లేష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సత్యనారాయణ, చంద్రశేఖర్, ఇర్ఫాన్, నవీన్ తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్యం

నారాయణపేట టౌన్: మున్సిపల్, పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని యూనియన్ కార్యదర్శి పాలడుగు సుధాకర్ విమర్శించారు. బుధవారం పట్టణంలోని అంబేడ్కర్ భవన్‌లో నిర్వహించిన జిల్లా సదస్సుకు ఆయన హాజరై ప్రసంగించారు. తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అనునిత్యం పారిశుద్ధ్యంపై దృష్టి సారించే కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకుండా మీనమేషాలు లెక్కిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పెట్టుబడిదారులకు అనుకూలంగా తీసుకొస్తున్న 4 లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా మే 20న జరిగే జాతీయ సమ్మెలో కార్మికవర్గం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న పాలడుగు సుధాకర్

కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్, ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు సాయిలు, బాలయ్య, చంద్రప్ప, అశోక్, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

చిన్నారికి అభినందన



కోయిల్‌కొండ: మండలంలోని కొత్లాబాద్‌కు చెందిన నర్సింహులు కుమార్తె జస్విత భరతనాట్యంలో ఉత్తమ ప్రతిభకనబరిచి గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించింది. ఈ సందర్భంగా బుధవారం జస్వితను ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అభినందించారు. భవిష్యత్‌లో మరింత ఖ్యాతి పొందాలని ఆకాంక్షించారు.

బాధ్యులపై చర్యలు తీసుకుంటాం



కోయిల్‌కొండ: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థిని ఆత్మహత్యకు యత్నించడానికి కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని డీఈఓ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన కేజీబీవీని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థిని ఆత్మహత్యకు యత్నించడానికిగల కారణాలపై పూర్తి విచారణ జరిపి.. బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. డీఈఓ వెంట ఎంఈఓ వెంకట్‌జీ, పాఠశాల ప్రిన్సిపాల్ హారిక ఉన్నారు.

వ్యాధి నివారణ టీకాల పంపిణీ



ఎక్లాస్‌పూర్‌లో టీకాలు వేస్తున్న పశువర్ధక శాఖ శిబ్బంది



మాగనూర్‌లో గాలికుంటు టీకాలు వేస్తున్న వెటర్నరీ డాక్టర్ వీ నరేందర్

నారాయణపేట ఎడ్యుకేషన్/మాగనూర్: నారాయణపేట మండలంలోని ఎక్లాస్‌పూర్‌లో బుధవారం పశు సంవర్ధన శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు టీకాల వ్యాధి శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జేడీ ఈశ్వర్‌రెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. సుమారు 120 పశువులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో డాక్టర్ అనిరుధ్, వీఏ కృష్ణ, శ్రీ, గోపాల మిత్ర మాసప్ప, బీకే నాయక్ పాల్గొన్నారు.

- పశువులు రోగాల బారిన పడకుండా ఉండేందుకు పశువు కాపారులు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత గాలికుంటు టీకాల కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని మండల వెటర్నరీ డాక్టర్ వి. నరేందర్ సూచించారు. మాగనూర్ మండల కేంద్రంలో గాలికుంటు టీకాల కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుతున్న కాలనుగుణంగా వివిధ రోగాలు ప్రబలుతున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా గాలికుంటు టీకాల వేయడం జరగుతుందన్నారు. గ్రామాలలో పశువులకు టీకాలు వేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది ఆంజనేయులు, లక్ష్మి, శంకరప్ప, పశువుల కాపరులు పాల్గొన్నారు.

ఫిల్టర్ ఇసుక సీజ్

దేవరకద్ర: మండలంలోని వెంకటాయపల్లి సమీపంలో నిల్వ చేసిన ఫిల్టర్ ఇసుకను బుధవారం రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. గతంలో కూడా ఇక్కడ ఫిల్టర్ ఇసుకను తయారు చేస్తుంటే ధ్వంసం చేసినట్లు తహసీల్దార్ కృష్ణయ్య తెలిపారు. మళ్లీ అక్కడే ఫిల్టర్ ఇసుక డంప్ చేసినట్లు వచ్చిన సమాచారం మేరకు తనిఖీ చేపట్టి సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

ముగిసిన షిర్డీసాయి ఉత్సవాలు



హోమంలో పాల్గొన్న భక్తులు



ప్రత్యేక అలంకరణలో సాయిబాబాబా

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని గణేశ్‌నగర్‌లో షిర్డీ సాయిబాబా దేవాలయ వార్షికోత్సవాలు బుధవారం ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు ఉదయం సుప్రభాత సేవ, కాగడ హారతి, 21 కలశాలతో సాయిబాబాకు అభిషేకం నిర్వహించారు. ఆ తర్వాత దత్తాత్రేయ మహామంత్ర సాయిమూల అనుష్ఠాన హోమాలు, కుంభాభిషేకం, పూర్ణాహుతి పూజలు చేశారు. అనంతరం సాయిబాబాకు భక్తిశ్రద్ధలతో పల్లకీసేవ నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. వార్షికోత్సవ పూజల్లో ఆలయ ధర్మకర్త పద్మజా గోపాల్ యాదవ్ పాల్గొన్నారు.

న్యాయం చేయాలని రైతుల ధర్నా



హన్వాడ: మండలంలోని అమ్మాపూర్ శివారులో 26 ఎకరాల భూమిని కొందరు జీపీఏ చేసి విక్రయించారని.. ఆ జీపీఏను రద్దుచేసి తమకు న్యాయం చేయాలంటూ హన్వాడ, కోయిల్‌కొండ మండలాల్లోని పలు గ్రామాల రైతులు బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఆ భూములను తమ పేరిట రికార్డుల్లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కోర్టు ప్రతులతో పాటు వినతిపత్రాలను తహసీల్దార్ కిష్టా నాయక్‌కు సమర్పించారు. అంతకుముందు వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నాగన్న, మట్టగళ్ల వెంకటయ్య, జంబులయ్య తదితరులు పాల్గొన్నారు.

సామాజిక మాధ్యమాలపై అప్రమత్తంగా ఉండాలి

మహబూబ్‌నగర్ న్యూటౌన్: సామాజిక మాధ్యమాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక మహిళా పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు సూచించారు. ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా వేదికగా బాలికలు, మహిళలపై వేధింపులకు పాల్పడిన వారికి బుధవారం మహిళా పోలీస్‌స్టేషన్‌లో కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. మహిళల వేధింపులపై తీవ్రంగా స్పందిస్తున్నట్లు చెప్పారు. అమ్మాయిలు సామాజిక మాధ్యమాలపై అప్రమత్తంగా ఉండాలని.. ఏదైనా సమస్య వస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కరపత్రం విడుదల



మక్తల్‌లో కరపత్రం విడుదల చేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్: మండలంలోని గుడిగండ్ల గ్రామంలో ఈనెల 20న అంబేడ్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బుధవారం కరపత్రం విడుదల చేశారు. ఈనెల 20న ఆదివారం 11 గంటలకు గ్రామంలో విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉందని తెలిపారు. అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నిర్వహకులు చిన్నహన్మంతు, నర్సింహులు, హన్మంతు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

ఊట్కూర్: మండలంలోని నిడుగుర్తికి చెందిన మక్తల్ వెంకటరమణ థియేటర్ యజమాని భూపాల్‌రెడ్డి కుటుంబాన్ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పరామర్శించారు. అంతకుముందు భూపాల్‌రెడ్డి మృతదేహానికి ఎమ్మెల్యేతో పాటు బీకేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కృష్ణార్జున్‌రెడ్డి, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ శిలా మంటప నిర్మాణానికి పూజలు

కృష్ణా: మండలంలోని కున్సీ గ్రామంలో వానమ రేణుక ఎల్లమ్మ నూతన శిలా మంటపం నిర్మాణానికి బుధవారం ఆదిత్య పరాశ్రీ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. బుధవారం ఆదిత్య పరాశ్రీ స్వామి జన్మదినోత్సవం కావడంతో గ్రామంలోని అఖిలపక్ష నాయకులు స్వామిజీని ఆలయంలో ఘనంగా సన్మానించారు. అనంతరం స్వామిజీ మాట్లాడుతూ ప్రజలు తమ జీవితంలో భక్తితో పాటు దైవమార్గంలో నడుచుకోవాలని సూచించారు. ఇందులో ఆలయ అర్చకుడు శరణప్ప పూజారి, గ్రామ నాయకులు నర్సప్ప, సోమశేఖర్‌గౌడ్, పిట్టల్ సిద్దప్ప, అంజప్పగౌడ్, అనుసూయమ్మ, నాగేశ్వర్‌రావ్, బన్నప్ప సోకార్, సురేష్‌స్వామి, కీరప్పగౌడ, శ్రీనివాసులు పాల్గొన్నారు.



కున్సీలో ఆదిత్య పరాశ్రీ స్వామి జన్మదినోత్సవం సందర్భంగా సన్మానిస్తున్న గ్రామస్తులు

రజతోత్సవ సభను విజయవంతం చేయండి

మక్తల్: వరంగల్ జిల్లా కేంద్రంలో ఈనెల 27న బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రజతోత్సవాల సందర్భంగా బహిరంగ సభను విజయవంతం చేయాలని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి బుధవారం మక్తల్‌లో బ్రస్‌పట్టి వాల్ రైటింగ్ రాసి ప్రారంభించారు. మక్తల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతోంది. మక్తల్ నియోజకవర్గంలో ఆత్మకూర్, నర్వ, అమరచింత, ఊట్కూర్, మాగనూర్, కృష్ణ మండల కేంద్రాల్లో వాల్ రైటింగ్ కార్యక్రమాలు సాగుతున్నాయి. స్వయంగా చిట్టెం వాల్‌రైటింగ్ రాయడంతో కార్యకర్తల్లో ఉత్సాహం పెరిగింది. 27న జరిగే బహిరంగ సభకు అందరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్లు నర్సింహగౌడ్, రాజేష్‌గౌడ్, శ్రీనివాస్‌గుప్తా, చిన్నహన్మంతు, ఎల్లారెడ్డి, జుట్ల శంకర్, తదితరులు పాల్గొన్నారు.



మక్తల్‌లో వాల్ రైటింగ్ రాస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

చలో వరంగల్ వాల్‌పోస్టర్ విడుదల

ధన్వాడ: ఈ నెల 27న వరంగల్‌లో జరిగే రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, యువజన సంఘం అధ్యక్షులు సునిల్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కిష్టాపూర్ గ్రామంలో సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను కార్యకర్తలతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నేటికీ అమలు చేయలేక కాలం వెళ్లదీస్తుందన్నారు. బహిరంగ సభను విజయవంతం చేసేందుకు మండల నుంచి అన్ని గ్రామాల ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ గండిరాజు, శ్రీనివాసులు, బాలయ్య, కృష్ణయ్య, వెంకటయ్య, బాలయ్య, రాజేందర్‌రెడ్డి, పోషన్న, సుదర్శన్‌రెడ్డి, కడపన్న, కథలయ్య, ఆంజనేయులు, కృష్ణయ్య, రాజేష్, హనుమాన్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.



కిష్టాపూర్‌లో పోస్టర్ విడుదల చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భగత్‌సింగ్ ఆశయ సాధనకు కృషిచేద్దాం

ఊట్కూర్: స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ ఆశయ సాధనకు కృషి చేద్దామని పీవైఎల్ జిల్లా నాయకులు సిద్దు అన్నారు. మండలంలోని అవుసలోనిపల్లి గ్రామంలో బుధవారం ఈ నెల 27న మక్తల్ పట్టణంలో నిర్వహించే భగత్‌సింగ్ విగ్రహావిష్కరణ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి చిన్న వయస్సులో నవ్వుతూ దేశంకోసం ఉరికంబాన్ని ఎక్కిన మహాయోధుడని కొనియాడారు. విద్యార్థులు, యువకులు చిన్నప్పటి నుంచి దేశభక్తుల చరిత్రలను చదివి వారి అడుగుజాడల్లో నడవాలని కోరారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అనంతరం పెద్దజట్రం, కొత్తపల్లి, పాతపల్లి గ్రామాలలో కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లప్ప, అనిల్, రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



అవుసలోనిపల్లిలో కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

అందాల పోటీల నిర్వహణ రద్దు చేయాలి

నారాయణపేట ఎడ్యుకేషన్: తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న మహిళల అందాల పోటీలను రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టామని, అందులో భాగంగా బుధవారం నారాయణపేట కలెక్టర్‌కు, ఆర్‌డీఓకు వినతి పత్రాలు అందించినట్లు పీఓడబ్ల్యూ, ఐద్వా నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పీఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి, ఐద్వా జిల్లా కార్యదర్శి సప్రీమ్ మాట్లాడుతూ.. మహిళలను అవమానించి ఈ విధంగా రాష్ట్రంలో మిస్ వరల్డ్ అందాల పోటీలు నిర్వహిస్తున్నారని, మిస్ అందాల పోటీలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున్న ఉద్యమాలు చేపడతామన్నారు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అందాల పోటీల నిర్వహణను రద్దు చేసి మహిళలను గౌరవించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పీఓడబ్ల్యూ, ఐద్వా పీవైఎల్, పీడీఎస్‌యూ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు సునీత, మంజుల, సత్యమ్మ, సీపీఐ మాస్ లైన్ టౌన్ కార్యదర్శి కెంచ్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న పీఓడబ్ల్యూ నాయకులు

అమ్మపల్లిలో పర్యటించిన వీజేఆర్

మాగనూర్: మండలంలోని అమ్మపల్లిలో వీజేఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగనాథ్‌రెడ్డి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిరుపేద కుటుంబమైన శివప్ప, నరసమ్మ దంపతులకు రూ. 3 లక్షలతో ఇంటి నిర్మాణం కోసం పూర్తి సహాయం అందించి, నిర్మించిన ఇంటిని నేడు నూ తన గృహ ప్రవేశం కార్యక్రమంను ఆయన రిబ్బన్ కట్టింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న బీరప్ప బండారు ఉత్సవాల్లో పాల్గొన్నారు. అక్కడ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



అమ్మపల్లి గ్రామంలో నూతన గృహాన్ని ప్రారంభిస్తున్న జగనాథ్‌రెడ్డి